# దేవాలయ అర్పణలు

యేసు కాలంలో యూదులు యెరూషలేం దేవాలయంలో బలులర్పిస్తూ దేవుణ్ణి ఆరాధించారు. మోషే ధర్మశాస్త్రం ప్రకారం వీరు దహన బలులను నైవేద్యాలను అర్పించేవారు. వీటిలో కొన్ని బలులను అర్పణలను సంవత్సరంలో ఎప్పుడైనా అర్పించవచ్చు. అయితే, ప్రాయశ్చిత్తార్థ బలి వంటి బలులను మహా విశ్రాంతి దినం వంటి ప్రత్యేక దినాల్లో మాత్రమే అర్పించాలి. ప్రజల నిమిత్తం దేవాలయంలో బలులర్పించే యాజకులు దేవాలయంలో పనిచేసే లేవీయులు బలిపదార్థాల్లో కొంత భాగాన్ని భుజించేవారు.

దహనబలులను నైవేద్యాలను అర్పించడంతోపాటు తోటల్లో పండిన కూరగాయలు విలువైన వస్తువులు డబ్బును కూడా దేవాలయంలో యూదులు కానుకలుగా యిచ్చేవారు. ఈ కానుకలు దేవాలయ నిర్వహణ కొరకు వుపయోగపడేవి. యాజకులు తమను తమ కుటుంబాలను పోషించుకొనేవారు. మోషే ధర్మశాస్త్రం ప్రకారం యూదులు తాము పండించిన పంటల్లోనూ తమ సంపాదన అంతటిలోనూ పదో వంతును దేవునికి అర్పించాలి (లేవీయ 27:30-33; సంఖ్యా 18:21-32).

దేవాలయంలోని అతిపరిశుద్ధస్థలం దేవుని సన్నిధి అని, ఆయన సింహాసనం అని యూదులు నమ్మకం. దేవాలయంలో ప్రతిదినం అర్పణలు సమర్పించేవారు. ప్రతి అర్పణ లేక కానుక పరిమాణం (కొలత) దానిని సమర్పించే వారిని బట్టి నిర్ణయించేవారు. ఉదాహరణ: పేద ప్రజల అర్పణలు తక్కువ విలువ కలవి.

ప్రజలు అపరాధ పరిహార బలులను కూడా అర్పించేవారు (లేవీయ 4:1-6;7; 6:24-30; 7:1-6; 8:14-17; 16:3-22). దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ఆయన పట్ల తమ భక్తి భావాన్ని వెల్లడిస్తూ (లెవీయ 1-3; 6:8-23; 7:11-34)ప్రజలు కొన్ని అర్పణలు అర్పించేవారు. దేవాలయంలో రెండు కాసులు కానుకగా వేసిన పేద విధవరాలిని యేసు మెచ్చుకోవడాన్ని (లూకా 21:1-4), ధర్మశాస్త్రం ప్రాముఖ్యంగా చెప్పే న్యాయాన్ని కనికరాన్ని విశ్వాసాన్ని విడిచిపెట్టి తామెంత ఉదారులో చాటిచెప్పుకోవడానికి కానుకలు ఇచ్చే వారిని చూచి (మత్తయి 23:23, 24) యేసు చేసిన హెచ్చరికతో పోల్చి చూడండి.